ముగ్గు మెరిసే.. నేల మురిసే

నాగారం సెరినిటి పాఠశాల ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సంక్రాంతి సంబురాలు చేసుకున్నారు. విద్యార్థుల సంస్కృతి సాంప్రదాయాల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. – ప్రభాతవార్త, కీసర

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

వినతులన్నీ వినవలె..

ప్రజావాణి అర్జీలను పెండింగ్‌లో ఉంచకండి

కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశం

వికారాబాద్, జనవరి 12, ప్రభాతవార్త : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల ు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమ వారం సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయ సమావేశము హాలు నందు నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమానికి 54 ఫిర్యా దులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యల ు కలెక్టర్‌తో పాటు ఇంచార్జి అదన ్పు కలెక్టర్ రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుదీర్, ట్రైని కలెక్టర్ హర్స్ చౌదరి, ఆర్‌డీఓ వాసు చంద్ర, డిఆర్‌డిఓ శ్రీనివాస్ లకు విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదుల ు సంబంధిత అధికారులు దరఖాస్తుల ు పెండింగ్‌లో ఉంచ కుండా ప్రజల సమస్యల ు సత్వరమే పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజా వాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా

మాట్లాడుతున్న చైర్మన్ శ్రీనివాస్

మార్కెట్ అభివృద్ధికి సహకరించాలి

-వ్యాపారులకు ఎఎంసి చైర్మన్ వినతి

వికారాబాద్, జనవరి 12, ప్రభాతవార్త : వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి వ్యాపారులు సహకరించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. సోమవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో గ్రేన్ మర్చంట్ అసో సియేషన్ ఆధ్వర్యంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్, వైస్ చైర్మన్ మల్లేశం, డైరెక్టర్ల ను వ్యాపారులు సన్మానించారు. ఈ సందర్భంగా గ్రేన్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్, చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. దానికి చైర్మన్ స్పందిస్తూ, అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ దృష్టి కి తీసుకెళ్లి పరిష్కరించే విదంగా తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, తూకల్లో ఎలాంటి తేడా రానీయ కుండా చూసుకోవాలని చైర్మన్ వ్యాపారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మిర్యానం సురేష్, వట్టం నర్సి ములు అసోసియేషన్ సభ్యులు, వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠం భూమి అన్యాక్రాంతం

పరిరక్షించాలని కాశీంపూర్ సర్పంచ్ విజ్ఞప్తి

2

ఇదిగో మురుగు..పరిష్కరిస్తేనే ఓట్లు అడుగు

అలియాబాద్ మున్సిపాల్టీలో ఇళ్ల మధ్య నుంచి ప్రవహిస్తున్న పంట కాలువ

- ◆ముస్సిపల్ ఎన్నికల్లో నేతలను నిలదీయనున్న అలియాబాద్ ఓటర్లు
- ◆దశాబ్దాలుగా ఇళ్లముందు తిష్టవేసిన డ్రెయినేజ్ సమస్య
- ◆గృహావసరాల వ్యర్థ జలాలకు డ్రెయిన్ లేని ఫలితం..
- ◆పంట కాలువలో కలుస్తున్న కలుషిత నీరు
- ◆కనీసం పూడిక పనులూ చేయకపోవడంతో పేరుకుపోయిన చెత్త
- ◆అండర్ గ్రౌండ్ పైపు లైన్ల కోసం గతంలో రూ.20 లక్షలు మంజూరు
- ◆కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన పనులు
- ◆పట్టించుకోని ప్రజాప్రతినిధులు
- ◆వంద ఎకరాలకు అందని సాగునీరు
- ◆లక్షలు ఖర్చు పెట్టి బోర్ల మీద ఆధారపడుతున్న రైతులు
- ◆ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చందే ఓట్లు అడగటానికి రానీయబోమని స్థానికుల వార్నింగ్

శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జనవరి 12, ప్రభాతవార్త : ఎన్ని పాలకవర్గాలు మారుతున్నా.. ఎంతమంది అధికారులు వచ్చిపోతున్నా ప్రజల కష్టాలు తీరడంలేదు. దశాబ్దాలుగా తిష్టవేసిన సమస్యలు రానురాను పెరుగుతున్నాయి తప్పితే పరిష్కారం కావడంలేదని బాధిత వర్గాలు గగ్గోలు పెడుతున్నాయి. ప్రజాప్రతినిధులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం చూపుతున్న శ్రద్ధ ప్రజా సమస్యలపై చూపకపోవడమే ఈ పరిస్థితికి కారణమని వాపోతున్నారు. దీనికి తోడు అధికారుల నిర్లక్ష్యం తమకు శాపంగా మారుతోందని పేర్కొంటున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం తమ పబ్బం గడుపుకోవటానికి ఎక్కడలేని ప్రేమ ఒలకపోసే రాజకీయ నేతలకు ఈసారి తాము కూడా అదే రీతిలో సమాధానం చెబుతామని స్పష్టం చేస్తున్నారు.

అలియాబాద్ గ్రామంలో ఇళ్ల మధ్య నుంచి ప్రవహిస్తున్న పెద్ద మురికి కాలువ దుస్థితి అటు రాజకీయ నేతలు, ఇటు అధికారుల అలక్ష్యానికి అద్దం పడుతోందని బస్తీవాసులు 'ప్రభాతవార్త' వద్ద వాపోయారు. ఎందరో స్థానిక అధికారులు, జిల్లా కలెక్టర్లు మారుతున్నా.. మంత్రులు, ఎమ్మెల్యేలు వంటి ప్రముఖులు తమ కళ్లముందు తిరుగుతున్నా..తమ ముంగిట్లో ముప్పుతిప్పలు పెడుతున్న మురికి సమస్యకు చరమగీతం పాడలేకపోతున్నారని నిరసన వ్యక్తంచేశారు.

శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో సాగునీటి కాలువగ ఉన్న ఈ కాలువ మురికి కాలువగ మారటంతో గ్రామస్తులకు తల నొప్పిగా మారింది. 2019లో ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం నాటి మంత్రి మలా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎంవి రెడ్డి దృష్టిపెట్టారు. ఆ ఏడాది నవంబరు 30న గ్రామంలో బహిరంగ సభను ఏర్పాట్లు చేసి స్థానికులతోనూ చర్చించారు. వారి కృషి ఫలితంగా ప్రభుత్వం డిఎంఎఫ్ నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరు చేసింది. అండర్‌గ్రౌండ్ పైపులైను నిర్మాణం కోసం హుటాహుటిన శంకుస్థాపన చేసి పనులకు శ్రీకారం చుట్టారు కూడా.

కాలువలో పేరుకుపోయిన మురుగునీరు, చెత్త

పనులు పూర్తి అయ్యేంతవరకూ శ్రద్ధ పెట్టకుండా ఆరంభ శూరులుగా వ్యవహరించటంతో పైప్‌లైన్ పనులు సగంలోనే ఆగిపోయాయి. ఇళ్ల ముందు నుంచి ప్రవహించే మురుగు కాలువ పొడవు దాదాపు కిలోమీటరు ఉంటుంది. అయితే నిధులు మంజూరు అయినా పనులు ఎందుకు ఆగిపోయాయో ఎవరికీ తెలియదు.

సాగునీరు మురుగు నీరు అయిందిలా..

పూర్వం నుంచి శామీర్‌పేట పెద్ద చెరువు నిండితే ఈ సాగునీటి కాలువ ద్వారా నీరు పొలాలకు నీరు వదిలేవారు. అయితే గ్రామంలో ఆ కాలువ పక్కనే ఇళ్లు ఉండటం, గృహావసరాల కోసం వినియోగించే వ్యర్థ జలాలు బయటకు వెళ్లటానికి ప్రత్యేకంగా డ్రెయినేజీ లేకపోవడంతో మురికి నీరు అంతా సాగునీటి కాలువలోకి చేరుతోంది. గతంలో పెద్ద చెరువు నిండిన తర్వాత సాగుకు నీరు వదిలేముందు చెరువు వద్ద నుంచి అలియాబాద్ గ్రామం వరకు కాలువను ఏటా అభివృద్ధి చేసేవాళ్లు. రాను రాను కాలువ పొడవునా ఇళ్లు వెలియడంతో కాలువ పూర్తిగ మురుగునీటితో నిండిపోతోందని, క్లియర్ చేయ లేమని సంబంధిత సిబ్బంది చేతులెత్తేశారు.

వంద ఎకరాలకు నిలిచిపోయిన సాగునీరు

గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు పలు సమావేశాల్లో ఈ సమస్యను లేవనెత్తటం అధికారులు చూస్తాం.. చేస్తామనడం పరిపాటిగా మారుతోంది. ఏళ్లు గడుస్తున్నా కాలువ దుస్థితి అలాగే ఉందని.. దోమలు విజృంభించటంతో అంటువ్యాధులు ప్రబలి తీవ్ర అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాపోతున్నారు. గత ఏడాది అలియాబాద్ గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాల్టీగా మారింది. గ్రామ హోదా పెరిగిందని, తమ సమస్యకు కూడా విముక్తి కలుగుతుందని కొండంత ఆశతో స్థానికులు ఎదురు చూశారు. ఇటీవల అలియాబాద్ కమిషనర్ చంద్ర శేఖర్, సంబంధిత అధికారులు పరిశీలించి నిధుల మంజూరుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. త్వరలో మున్సిపల్ ఎన్నికలు ఉన్నందున ఇకనైనా స్థానిక నాయకులు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మురికి కాలువ సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలని బస్తీవాసులు కోరుతున్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు ఈ మురికికాలువ సమస్యను తీవ్రంగా తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో తమ సమస్యను చేర్చి.. పరిష్కరించ గలిగే వారికే ఓట్లు అడిగే అర్హత ఉంటుందని, ఉత్తిత్తి కబుర్లు చెప్పే నాయకులను అడుగుపెట్టనివ్వబోమని హెచ్చరిస్తున్నారు.

మాట ఇవ్వటమే కాదు నిలబెట్టుకుంటాం

ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ

చేవెళ్లలో 100 పడకల అసుపత్రి భవనానికి శంకుస్థాపన

చేవెళ్ల, జనవరి 12, ప్రభాతవార్త : ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. సొమవారం చేవెళ్ళ మండలం కేంద్రంలో 17.5 కోట్ల రూపాయలతో నిర్మించే 100 పడకల అసుపత్రి భవనానికి చేవెళ్లలో 15 కోట్ల రూపాయలతో చేసే పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. చేవెళ్లలోని కమ్యూనిటి ఆరోగ్య కేంద్రంలోని వసతులను అడిగి తెలుసుకున్నారు. కిడ్నీ వ్యాధి గ్రస్తులకు దయలసిస్ చేసే కేంద్రాన్ని

చేవెళ్లలో వంద పడకల అసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చేవెళ్ల ఎమెల్యే కాలే యాదయ్య

పరిశీలించారు. ఆసుపత్రికి వస్తున్న రోగులకు చేస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దామోదర రాజనరసింహ మాట్లాడుతూ చేవెళ్ల ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత మిగతా 2లో

కొత్తూరులో రౌడీ షీటర్ హత్య

-మద్యం తాగించి కత్తులతో దాడిచేసిన నిందితులు

- లావాదేవీల వాటాలో తేడాల పర్యవసానం 2

బుల్లెట్ మోతకు చెక్

30 వాహనాలు స్వాధీనం

నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

తాండూరు డిఎస్‌పి నర్సింగ్ యాదయ్య 2

మల్లారెడ్డిగూడ సర్పంచ్ సబితా గోవర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య

రాజకీయాలకతీతంగా ప్రజలతో మమేకం

సర్పంచ్‌లకు మంత్రి కోమటిరెడ్డి హితవు

చేవెళ్ల, జనవరి 12, ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధికి సర్పంచుల పాత్ర కీలకమని, సర్పంచులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచించారు. సొమవారం చేవెళ్ల మండలం కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచులను రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య, తాండూరు ఏమ్మెల్యే మనోహర్‌రెడ్డిలు సన్మానించారు. చేవెళ్ల నియోజకవర్గంలోని సర్పంచులందరిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన మిగతా 2లో

పూడూరు మండలం మన్నెగూడలో లబ్ధిదారులకు గృహజ్యోతి ప్రొసీడింగ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి

ఎన్నికలముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి 2

పెట్రోలుకు బదులు నీళ్లు

పెట్రోల్‌లో కలిపిన నీళ్లను చూపిస్తున్న వినియోగదారుడు

-కోర్వార్ పెట్రోల్ పంపు యాజమాన్యం నిర్వాకం

-ఆందోళన చేసిన వాహనదారులు

-జాడలేని సంబంధిత శాఖ అధికారులు

వికారాబాద్, జనవరి 12, ప్రభాతవార్త : వికారాబాద్ పట్టణంలో కల్తీ పెట్రోల్ ఎక్కడ విక్రయిస్తున్నారంటే టక్కున గుర్తుకు వచ్చేది కోర్వార్ పెట్రోల్ పంపు. యేడాదిలో ఒకటి రెండు సంఘటనలు ఇలాంటివి తరుచు జరుగుతుం టాయి. అదే తీరుగా సోమవారం సైతం పెట్రోల్‌కు బదులు నీళ్ళు వాహనాల్లో పోయడంతో వాహనదారులు పెద్ద ఎత్తున పెట్రోల్ పంపు వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ రోడ్డులోని ప్రభుత్వాసుపత్రి ఎదురుగా ఉన్న కోర్వార్ పెట్రోల్ పంపులో సోమవారం సాయంత్రం సమయంలో కొందరు వాహనదారులు వాహనాల్లో పెట్రోల్ వేయించుకుని వెళ్ళిపోయారు. తీరా వికారాబాద్ పట్టణం కూడా దాటక ముందే వాహనాలు మొరాయించాయి. దీంతో వారు నేరుగా మెకానిక్ వద్దకు వెళ్ళారు. మెకానిక్ వద్దకు వెంటవెంటనే అధికంగా వాహనాలు రావడంతో అనుమానం వచ్చిన మెకానిక్ పెట్రోల్ ట్యాంకులో నుంచి పెట్రోల్‌ను బాటిల్‌లోకి తీసి చూసి షాక్ అయ్యాడు. అన్ని వాహనాల్లో పెట్రోల్‌కు బదులుగా నీళ్ళు ఉండటంతో వాహనదారులకు తెలియజేశాడు. దీంతో వాహనదారులందరు కలిసి తిరిగి కోర్వార్ పెట్రోల్ పంపు వద్దకు చేరుకుని ఆందోళన మిగతా 2లో

భగ్గు మంటున్న సిగరేట్లు

వికారాబాద్ జిల్లాలో ప్రతి నెల రూ.20 కోట్ల బిజినెస్

వచ్చే నెల నుంచి ధరలు పెరుగుతాయని ప్రచారం

కృత్రిమ కొరతను సృష్టిస్తున్న డీలర్లు

ఎంఆర్‌పి కంటే 30 శాతం అధిక ధరలకు విక్రయం

పొగరాయుళ్ల జేబులకు చిల్లు

లీగల్ మెట్రాలజీ అధికారులు ప్రేక్షక పాత్ర

చెక్ లేకపోవడంతో డీలర్ల ఇష్టారాజ్యం

వికారాబాద్, జనవరి 12, ప్రభాతవార్త : సిగరెట్ తయారీ కంపెనీల ఏజెన్సీలు, డీలర్లు, డిస్ట్రిబ్యూటర్‌ల నిర్వాకంతో పొగరాయుళ్ల జేబులకు గట్టిగానే చిల్లులు పడుతున్నాయి. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రతి నెల రూ.20 కోట్ల వరకు పలు బ్రాండ్లకు చెందిన సిగరెట్ విక్రయాలు జరుగుతాయి. వీటిలో ముఖ్యంగా పేరు మోసిన కంపెనీలైన ఐటీసీ కంపెనీకి చెందిన పెద్ద గోల్డ్‌ఫ్లాక్, లైట్స్, చిన్న గోల్డ్‌ఫ్లాక్, బ్రిస్టాల్, క్లాసిక్ కనెక్ట్, సిల్క్, అమెరికన్ క్లబ్ బ్రాండ్‌లు ఉండగా, వీఎస్‌టీ కంపెనీకి చెందిన ఎడిషన్, యాక్టివ్‌మెంట్, చామ్స్, చార్మినార్, మాల్‌బరో కంపెనీకి చెందిన స్టైల్లర్, పెద్ద అడ్వాన్స్, చిన్న అడ్వాన్స్, గరం, షిఫ్ట్ సిగరెట్ బ్రాండ్‌లు అత్యధికంగా వికారాబాద్ జిల్లాలో అమ్ముడుపోతాయి. వీటితో పాటు మరికొన్ని కంపెనీలకు చెందిన సిగరెట్లు సైతం విక్రయిస్తారు. వచ్చే ఫిబ్రవరి నెల 1వ తేదీ నుంచి పలు కంపెనీలకు చెందిన సిగరెట్ ధరలు పెరుగుతున్నాయంటూ సోషల్ మీడియాలో కథనాలు చక్కర్లు కొడుతున్నాయి. దీంతో అప్రమత్తమైన పలు పేరున్న సిగరెట్ కంపెనీల ఏజెన్సీల డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రియిస్తున్నారు. సిగరెట్ కంపెనీల ఏజెన్సీల డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు దుకాణాదారులకు, రిటైల్ దుకాణాదారులకు, పాన్ షాప్ నిర్వాహకులకు ఎంఆర్‌పీ ధరల కంటే 10 శాతం తక్కువ ధరలకు సిగరెట్ విక్రయించాలి. దీంతో దుకాణాదారులు, రిటైల్ దుకాణా దారులు, పాన్‌షాప్ నిర్వాహకులు దూమపాన వినియోగదారులకు ఎంఆర్‌పీ ధరలకు సిగరెట్ విక్రయించుకోవాలి. అలా కాకుండా పలు కంపెనీల డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఎంఆర్‌పీ ధరల కంటే ఎక్కువగా విక్రయించగా, మరికొంత మంది డీలర్లు ఎంఆర్‌పీ ధరలకు రిటైల్ దుకాణదారులకు సిగరెట్ విక్రయిస్తున్నారు. దీంతో రిటైల్ దుకాణాలు దూమపాన వినియోగదారులకు ఎంఆర్‌పీ కంటే 25 నుంచి 30 శాతం వరకు అధిక ధరలకు సిగరెట్లను విక్రయిస్తున్నారు. దీంతో దూమపాన ప్రియులు చేసేదేమి లేక అధిక ధరలకే కొనుగోలు చేస్తున్నారు.

జాడలేని లీగల్ మెట్రాలజీ అధికారులు

ఎంఆర్‌పీ ధరల కంటే అధిక ధరలకు సరుకులు విక్రయించరాదనే నిబంధన ఉంది. దీన్ని అమలు పరిచేందుకు ఒక ప్రభుత్వ శాఖ పని చేస్తుంది. అదే తూనికల కొలతలు మరియు లీగల్ మెట్రాలజీ శాఖ. ఈ శాఖ ఉందని చాలా మందికి తెలియదు. అధిక ధరలకు విక్రయిస్తే ఎవరికి చెప్పుకోవాలో తెలియక వినియోగదారులు మారు మాట్లాడకుండా సరుకులు, ఇతరత్ర కొనుగోలు చేస్తారు. అలాంటి సమయంలో లీగల్ మెట్రాలజీ అధికారులకు ఫిర్యాదు చేస్తే సంబంధిత కంపెనీల ఏజెన్సీల డీలర్ల పై చర్యలు తీసుకుంటారు. లీగల్ మెట్రాలజీ అధికారులు సైతం ప్రజల్లో ఈ విషయాలపై అవగాహన కల్పించి, ఎంఆర్‌పీ ధరల కంటే అధికంగా ఏ సరుకులు అమ్మకుండా చూడాలి. ఈ శాఖ అధికారులు ప్రజల్లో తిరిగిన దాఖలాలే కనిపించవు. దీంతో కంపెనీలకు చెందిన ఏజెన్సీల డీలర్లు మిగతా 2లో

గృహజ్యోతి ధృవ పత్రాలు అందజేసునతన్న రవినాయక్

పేదల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

దుద్యాల్, జనవరి 12, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో గృహజ్యోతి పథకం లబ్దిదారులకు దృవ పత్రాల ం గ్రామ సర్పంచ్ మొగులప్పతో కలిసి సోమవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలకు ఇబ్బందులు కల్గకుండా ముఖ్యమంత్రి ఉచిత విద్యుత్ అందిస్తూ ఆదర్శగా నిలుస్తున్నడన్నారు. నాడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వ్యవసాయ రంగానికి ఉచితంగా విద్యుత్ అందించారని గుర్తు చేశారు. గ్రామాల్లో అనేక అభివృద్ధి ప ంలు చేపడుతన్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని పూర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సూర్యప్రకాశ్ రెడ్డి, విద్యుత్ లైన్మెన్ ఉదయ్, గ్రామస్తులు లక్ష్మమ్మ, గోపాల్, కిష్టి నాయక్, కాశప్ప, బందెప్ప తదితరులు పాల్గొన్నారు.

వివేనందుని జయంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

దుద్యాల్, జనవరి 12, ప్రభాతవార్త : మండల పరిధిలోని హకీంపేట్ గ్రామ ప్రధాన కూడలీలో, లగచర్ల గ్రామ పంచాయతీ ఆరవరణంలో స్వామి వివేకనంద జయంతీ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుని పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. స్వామి వివేకనంద చేసిన సేవలు నేడు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, యువతకు సన్మార్గం చూపిన వ్యక్తిగా పేరు ప్రతిష్టలు సంపాధించుకున్నాడని పలువురు చెప్పుకొచ్చారు. ఆయన చేసిన గోప్పతనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, యువకులు, వివిద యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంపై వ్యవసాయ క్షేత్రంలో రైతులకు,లబ్దిదారులకు అవగాహన

శామీర్‌పేట, జనవరి 12, ప్రభాతవార్త: తేనెటీగల పెంపకంపై ఉద్దెమర్రిలోని వ్యవసాయ క్షేత్రంలోని మామిడి తోటలో రైతులకు, లబ్దిదారులకు ములుగు ఫారెస్ట్ కాలేజీ ప్రొఫెసర్ శైలజ అవగాహన కల్పించారు. సోమవారం మూడుచింతలపల్లి మండలం లోని ఉద్దెమర్రి గ్రామంలోని ఓ రైతు మామిడి తోటలో తేనెటీగల

పెంపకం లబ్దిదారులకు ఆమెతో పాటు సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టిన ఆర్ఎడిపి పథకం కింద రైతులకు,లబ్దిదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తేనేటీగల పెంపకంకు సంబంధించి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ పథకాలు పొందిన లబ్దిదారుల సందేహాలను నివృత్తి చేయటం జరిగింది. తేనేటీగల పెంపకం వల్ల వచ్చె లాభాలను జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి శ్రీధర్ వివరించారు. ఉద్యానవన శాఖకు సంబంధించిన పథకాల గురించి మండల ఉద్యానవన శాఖ అధికారి కె.వెంకటరమణ పలు సలహాలు,సూచనలు ఇచ్చారు.

ఆమనగల్లులో కేకు కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

ఆమనగల్లు, జనవరి 12, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, పయనాడు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకల ను ఆ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. రాజీవ్ గాంధీ చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరైనారు. జన్మదిన వేడుకల సందర్భంగా అభిమానులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రియాంక గాంధీ చిత్రపటం ముందు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ మాట్లాడుతూ.. దేశంలోని మహిళలకు శ్రీమతి ప్రియాంక గాంధీ స్ఫూర్తిదాయకం అని, ఆమెను ఆదర్శంగా తీసుకొని మహిళలు రాజకీయాలలో రాణించాలని ఆయన ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, శంకర్ కొండ తండా సర్పంచ్ మండ్లి రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, బ్లాక్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, నాయకులు జగ్గురం నాయక్, కండె సాయి, శేఖర్ గౌడ్, నాజర్, కుమార్ గౌడ్, శ్రీధర్ నాయక్, ఎండి గౌస్, రహీం, రాజ్య నాయక్, హార్య నాయక్, శ్రీను నాయక్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

కుల్కచర్ల,జనవరి 12, ప్రభాతవార్త: గిరిజన ఆశ్రమ పాఠశాల అకాడమిక్ ఇన్చార్జ్ ఉపాధ్యాయుల గత పది సంవత్సరాలనుండి ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి. కుల్కచర్ల గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులుఅన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టి,మైనార్టీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సానుకులంగా స్పందిచి గిరిజన ఆశ్రమ పాఠశాల అకాడమిక్ ఇన్చార్జ్ ఉపాధ్యాయులసమస్యలును పరిష్కరించేదుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ ఉపాధ్యాయుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, అధ్యక్షులు సురేందర్, ఉపాధ్యక్షులు బాల్‌రాజ్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజేందర్,ఉపాధ్యాయ బృందం ఘంటసాల పెంటయ్య, కృష్ణయ్య, రాజు, భాగ్యలక్ష్మ, రాధా,చంద్రకళ, బాల్య,రాజ్య, హన్య, లలిత, సైదమ్మ, దీప్తి, గంగారం, సంతోష్, స్వాతి, నీరజ తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో 62.42 కోట్లతో అభివృద్ధి పనులు

శంకుస్తాపన చేసిన మంత్రులు దామోదర రాజనరసింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

మొయినాబాద్, జనవరి 12, ప్రభాతవార్త : మొయినాబాద్ మున్సిపాలిటీలో 62.42 కొట్లతో పలు అభివృద్ధి కార్యాక్రమాలకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు శాస్త్ర సాంకేతిక మంత్రి వర్యులు దామోదర రాజనరసింహ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సోమవారం ఉదయం 9 గంటలకు మొయినాబాద్ మున్సిపాలిటీలోని అజీజ్‌నగర్ సమీపంలో గల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద 15 కోట్ల మున్సిపాలిటీ నిధుల శంకుస్థాపన చేశారు, అనంతరం మున్సిపాలిటి పట్టనంలోని చందానగర్ నుండి కవేలిగూడ, వరకు 30 కోట్ల నిధులతో రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేశారు, హిమాయత్‌నగర్ చౌరస్తా దగ్గర వివిధ అశివృద్ధి పనులకు 15 కోట్ల నిధులతో శంకుస్థాపన చేశారు, చిల్కూర్ బాలాజీ ఆలయ ప్రాంగణంలో మున్సిపల్ ఘనవ్యర్థాల నిర్వాహణ ప్లాంట్ మరియు ఆస్పిరేషన్ టాయిలెట్స్ మరియు వసతి గదులు కు 2.42 కోట్ల నిధులతో శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్షం అన్నారు, అభివృద్ధి మాటల్లో కాదని చేతల్లో చేసి చూపిస్తున్నామన్నారు, గత ప్రభుత్వాలు తూతుమంత్రంగా శిలాఫలకాలు వేసి ప్రజలను మోసం చేసాయని, కాని మేము సంక్షేమ పథకాలు, ప్రజల అవసరాలకు ప్రత్యేక నిధులను ఏర్పాటుచేసి పనులు చేసి చూపిస్తున్నామని అన్నారు, మొయినాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీఠవేసిందన్నారు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమము, ప్రజల సురక్షిత ప్రయాణానికి పెరిగిన ప్రజా రవాణను దృష్టిలో ఉంచుకొని రోడ్డు విస్తరణపనులను త్వరితగతిన పూర్తిచేసేందుకు ప్రజాప్రభుత్వం ముందుకుసాగుతుందన్నారు, ఈ కార్యాక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, మాజి జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, టిపిసిసి రాష్ట్ర నాయకులు శాబాద్ దర్శన్, మాజి ఎంపిటిసి రాంరెడ్డి, మొయినా బాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్, మున్సి పల్ కమిషనర్ ఖాజా మోహినోద్దిన్, యాలాల జైపాల్ రెడ్డి, మాజి సర్పంచ్‌లు రామక్రిష్ణ గౌడ్, అవుసుల భాస్కరచార్, బాల క్రిష్ణ యాదవ్ తది తరులు పాల్గొన్నారు,

గ్రామకంఠం భూమి అన్యాక్రాతం

పరిరక్షించాలని కాశీంపూర్ సర్పంచ్ విజ్ఞప్తి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 12, ప్రభాతవార్త : విలువైన గ్రామకంఠం భూమిని పరిరక్షించాలని బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని అన్యాక్రాంతం చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సర్పంచ్ హరిత రాఘవేందర్, వార్డు సభ్యులు సంజీవ, యువకులు నరేందర్, అశోక్, గ్రామ యువకులు సోమవారం మీడియా ముందుకు వచ్చారు. గతంలో మంత్రి మహేందర్‌రెడ్డి జీపీ భవనం కోసం శంకుస్థాపన చేశారని వారు గుర్తు చేశారు. ప్రస్తుతం శిలాఫలకం ఆనవాళ్లు కూడా లేకుండా చేశారని వాపోయారు. ఇప్పటికే పలు నిర్మాణాలు చేపట్టారని, మరింత స్థలం ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని తెలిపారు. 2018 తర్వాత గ్రామకంఠం భూమిని వివాదాస్పదంగా మార్చారని చెప్పారు. దీనివెనక ఎవ్వరున్నా సహించబోమని స్పష్టం చేశారు. రెండు రోజుల్లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తహశీల్దార్, ఇతర

అధికారులు గ్రామాన్ని సందర్శించి వాస్తవాలను తెలుసుకుని విలువైన స్థలాన్ని కాపాడాలని కోరారు. త్వరలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని కలిసి జీపీ భవన నిర్మాణానికి విజ్ఞప్తి చేస్తామని సర్పంచ్, గ్రామ యువకులు వివరించారు.

రాజకీయాలకతీతంగా ప్రజలతో మమేకం

సర్పంచ్‌లకు మంత్రి కోమటిరెడ్డి హితవు

చేవెళ్ల, జనవరి 12, ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధికి సర్పంచుల పాత్ర కీలకమని, సర్పంచులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచించారు. సొమవారం చేవెళ్ల మండలం కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచులను రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య, తాండూరు ఏమ్మేల్యే మనోహర్‌రెడ్డిలు సన్మానించారు. చేవెళ్ల నియోజకవర్గంలోని సర్పంచులందరిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన సర్పంచులకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. గ్రామ స్వరాజ్యలకు బాటలు వెస్తూ సర్పంచులు ముందుండి నడిపించాలన్నారు. సర్పంచులు రాజకీయాలకు అతీతంగా ప్రజలను సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామాలల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి కాలే శ్రీకాంత్, నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, ఆడిరెడ్డి, వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, పెంటయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, పాండు, మదుసూదన్‌గుప్తా, బాల్‌రాజ్, గోపాల్‌రెడ్డి, యాదగిరి, లీడ్ ఇండియా శ్రీనివాస్‌రెడ్డి, సమత, శైలజ, రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

30 వాహనాలు స్వాధీనం
నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు
తాండూరు డిఎస్‌పి నర్సింగ్ యాదయ్య

తాండూరు, జనవరి 12, ప్రభాతవార్త : భారీ శబ్ద కాలుష్యం చేస్తున్న బుల్లెట్ వాహనాల మోతకు తాండూరు పోలీసులు చెక్ పెట్టారు. నిబంధనలకు విరుద్దంగా శబ్దకాలుష్యంతో నడిపిస్తున్న బుల్లెట్ వాహనాలను అదపులోకి తీసుకొని వాటి సైలెన్సర్‌లను జేసీబీ యంత్రంలో తుక్కు తుక్కు చేశారు. నిబంధనలకు విరుద్దంగా మోత మోగిస్తే చర్యలు తప్పవంటూ తాండూరు డిఎస్పీ నర్సింగ్ యాదయ్య హెచ్చరించారు. సోమవారం తాండూరు పట్టణ పోలీస్టేషన్ పరిధిలో శబ్ద కాలుష్యం చేస్తున్న బుల్లెట్ వాహనాలను స్వాదీనం చేసుకున్నారు. వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. ఎక్కు శబ్దం చేసే వాహనాలను నడిపించడం నిబంధనలకు విరుద్దమని తెలిపారు. వాహదారులు ప్రత్యేక సైలెన్స్‌ర్‌లను అమర్చుకొని భారీ శబ్దాలు చేస్తూ కాలుష్యాన్ని పెంచుతున్నారని, నిబంధనలకు విరుద్దంగా ఈ తరహ పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహానాలకు సౌండ్

బుల్లెట్ మోతకు చెక్

సైలెన్సర్‌లను అమర్చే మెకానిక్‌లపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మెకానిక్ షాపుల నుండి, వాహన దారుల నుండి స్వాదీనం చేసుకున్న సైలెన్స్‌ర్‌లను జేసీబీ యంత్రంతో తుక్కు తుక్కు చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐలు, ఏఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కడ్మూరు ఉపాధ్యాయుడుకు రెండు పురస్కారాలు

పూడూరు, జనవరి 12, ప్రభాతవార్త : పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుకు ఒకేరోజు రెండు పురస్కారాలు వరించాయి. ఉపాధ్యాయునిగా దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధితోపాటు విద్యార్థుల చదువుపట్ల ప్రత్యేకశ్రద్ధచూపడం,సామాజిక సేవలో ముందుండడంతో జాతీయ తెలుగుసారస్వత పరిషత్తు,అదిలీల ఫౌండేషన్ న్యూఢిల్లీవారు గుర్తించి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా హైద్రాబాద్‌లోని త్యాగరాజ గానసభలో స్వామి వివేకానంద స్ఫూర్తి పురస్కారాన్ని,జ్ఞాపికను రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధిసంస్థ మాజీ చైర్మన్ వేణగోపాలచారి చేతులమీదుగా అందజేశారు.అదేవిధంగా వందకు పైగా కవిసమ్మేళనాల్లో పాల్గొని తనవాణిని వినిపిస్తూ, సమాజమార్పుకు కృషిచేసినందుకు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ,తెలంగాణ భాషాచైతన్య సమితి,తెలంగాణ సాహిత్య అకాడమీవారు సంయుక్తంగా గుర్తించి రవీంద్రభారతిలో యువకవి స్ఫూర్తి పురస్కారాన్ని ప్రకటించగా,తెలంగాణ సాహితీ అకాడమీ

త్యాగరాజ గానసభలో మాజీమంత్రి వేణుగోపాలచారి చేతులమీదుగా స్వామి

చైర్మన్ బాలాచారి చేతులమీదుగా అందుకున్నారు.ఈ సర్భంగా పురస్కారగ్రహిత మధు మాట్లాడుతూ ఒకేరోజు వేరువేరుగా రాష్ట్రస్థాయి పురస్కారాలు అందుకోవడం ఆనందదాయకమన్నారు.ఈ సందర్భంగా ఎంఇఓ సాయిరెడ్డి,కడ్మూరు గ్రామ సర్పంచ్ శివశంకర్,తదితరులు పురస్కార గ్రహితను అభినందించారు.

అంకుశాపూర్‌లో స్వామివివేకానంద విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

అంకుశాపూర్‌లో వివేకానంద జయంతి

ఘట్‌కేసర్, జనవరి 12, ప్రభాతవార్త: వివేకానందుని బోధనలు ఆచరణీయమని అంకుశాపూర్ మాజీ ఎంపిటిసి సభ్యులు కప్పరగళ్ల కరుణాకర్ అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ అంకుశాపూర్‌లో సోమవారం స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. కరుణాకర్‌తో పాటు స్థానిక నాయకులు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. వివేకానంద చికాగో సభలో భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాల గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయకులు బద్దం నర్సింహ్మారెడ్డి, సుగుణాకర్‌రెడ్డి, మధు, రాణాప్రతాప్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ఎంపిటిసి బాలమణి మృతి
-పలువురి సంతాపం

ఘట్‌కేసర్, జనవరి 12, ప్రభాతవార్త: అంకుశాపూర్ మాజీ ఎంపిటిసి సభ్యురాలు పాండాల బాలమణిగౌడ్ (66) అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు చేరుకొని ఆమె మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులను పరామర్శించారు. బాలమణి కాంగ్రెస్‌పార్టీ నుంచి గెలుపొంది 1996 నుంచి 2001 వరకు అంకుశాపూర్ ఎంపిటిసి సభ్యురాలిగా గ్రామానికి సేవలు అందించారు. ఈసందర్భంగా స్థానికులు ఆమె చేసిన అభివృద్ధి, ప్రజాసేవను గుర్తు చేసుకున్నారు. కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్తుల అశ్రునయనాల మధ్య ఆమె అంత్యక్రియలు జరిగాయి.

భగ్గుమంటున్న సిగ'రేట్లు'

(మొదట పేజీ తరువాయి)

ఆడిందే ఆట..పాడిందే పాట అన్న చందంగా తయారైంది. ముఖ్యంగా నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్న సమయంలో ఒక నెల రోజుల ముందు నుంచే ఇలాంటి కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రియించి పలు కంపెనీల ఏజెన్సీ నిర్వాహకులు కోట్లు గడిస్తుంటారు. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసినా చూసి చూడనట్లు వ్యవహరిస్తుంటారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తేనే చర్యలు తీసుకుంటామన్నట్లు సంబంధిత శాఖ అధికారులు వ్యవహరిస్తారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పంధించి సిగరేట్ల అధిక ధరల విక్రయాలపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

వారి వ్యసనమే వీరికి కాసుల వర్షం

దుర అలవాట్లలో ఒకటైన పొగ త్రాగుడు అలవాటును నేటి యువత ఫ్యాషన్‌గా మార్చుకుంది. ఈ అలవాటు మంచిది అని చెప్పలేం..చెడు అని చెప్పటం కూడా కష్టం. పొగ త్రాగితే కానీ రోజువారి పనులు చేసుకోలేని పరిస్థితి కొందరి దూమపాన ప్రియుల్లో ఉంటుంది. యువకులు, మొదలు వృద్ధుల వరకు దూమపానానికి అత్యధికంగా బానిసలుగా మారుతున్నారు. వీరి దుర అలవాటే సిగరెట్ తయారు చేసే బడా కంపెనీలకు, ప్రభుత్వాలకు సొమ్ము చేసి పెడుతోంది. పొగ తాగితే క్యాన్సర్ వస్తుందని సిగరేట్ డబ్బాపై ముద్రించి మరీ సిగరెట్ తయారీ కంపెనీలు కోట్లు గడిస్తున్నాయి. పొగ తాగితే హానికరం అని చెప్పే వైద్యులు సైతం వత్తిడిని తట్టుకోలేక కొందరు దూమపానానికి బానిసలుగా మారిపోతున్నారు. ఐటి రంగాల్లో పని చేసే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ఇంజనీరింగ్ విద్యార్థులు, ఇతర కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు సైతం వత్తిడి నుంచి అదిగమించేందుకు దూమపానం ఎంచుకుంటున్నారు. ఈ వ్యసనమే సిగరెట్ తయారీ కంపెనీలకు కాసులు కురిపిస్తున్నాయని చెప్పక తప్పదు.

పెట్రోలుకు బదులు నీళ్లు

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టారు. దీంతో సదరు నిర్వాహకుడు పెట్రోల్ ను బాటిల్‌లో పోసి చూడగా, పెట్రోల్‌కు బదులుగా నీళ్ళు బాటిల్‌లోకి రావడంతో వాహనదారుల ముందు నోరు మెదపలేకపోయాడు. దీంతో వాహనదారులు గొడవకు దిగడంతో, వాహనాల మరమ్మత్తులకు అయ్యే ఖర్చును భరిస్తానని నోటిమాటగా హామీ ఇచ్చాడు. ఇంతటి ఆందోళన జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు అక్కడికి రాలేకపోయారంటూ వాహనదారులు అధికారులపై మండిపడ్డారు. ఇలాంటి ఘటనలు కోర్వార్ పెట్రోల్ పంపులో తరచు జరుగుతున్న ఎలాంటి చర్యలు అధికారులు తీసుకోవడం లేదని, లక్షలు పెట్టి కొనుగోలు చేసిన వాహనాలు కల్తీ పెట్రోలు వల్ల పాడవుతున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పంధించి కోర్వార్ పంపు యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని, మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వాహనదారులు కోరారు.

మాట ఇవ్వటమే కాదు..నిలబెట్టుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

చెరువలో తీసుకువచ్చేందుకు వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేశారమన్నారు. త్వరలో ఆపుపత్రి పనులను ప్రారంభిస్తామన్నారు. అసుపత్రికి వస్తున్న రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. నిత్యం అసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. అభివృద్ధి పనులు చేస్తున్నాము తప్ప ఎవరిని విమర్శించడంలేదన్నారు. తమది చేతల ప్రభుత్వమన్నారు. ప్రజలకు అవసరమైన వసతులు కల్పిస్తామని మాట ఇవ్వడంతో పాటు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటున్న ప్రభుత్వమన్నారు. నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటిల అభివృద్ధికి నిదులను మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి కాలే శ్రీకాంత్, నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, ఆడిరెడ్డి, వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, పెంటయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, పాండు, మదుసూదన్‌గుప్తా, బాల్‌రాజ్, గోపాల్‌రెడ్డి, యాదగిరి, లీడ్ ఇండియా శ్రీనివాస్‌రెడ్డి, సమత, శైలజ, రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా ప్రజలతో మమేకం

(మొదటి పేజీ తరువాయి)

సర్పంచులకు ప్రభుత్వం సహకరింస్తుందన్నారు. గ్రామ స్వరాజ్యలకు బాటలు వెస్తూ సర్పంచులు ముందుండి నడిపించాలన్నారు. సర్పంచులు రాజకీయాలకు అతీతంగా ప్రజలను సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి కాలే శ్రీకాంత్, నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, ఆడిరెడ్డి, వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, పెంటయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, పాండు, మదుసూదన్‌గుప్తా, బాల్‌రాజ్, గోపాల్‌రెడ్డి, యాదగిరి, లీడ్ ఇండియా శ్రీనివాస్‌రెడ్డి, సమత, శైలజ, రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్ హత్య

మద్యం తాగించి కత్తులతో దాడిచేసిన నిందితులు
లావాదేవీల వాటాలో తేడా పర్యవసానం

కొత్తూరు జనవరి12,ప్రభాతవార్త : కొత్తూరు మున్సిపాలిటి పరిధిలోని శివనగర్ కాలనీలో ఓ వ్యక్తి అత్యంత దారుణంగా హత్యకు గురి ఆయన ఘటన ఆదివారం నాడు చోటు చేసుకుంది. హత్యకు సంబంధించి షాద్ నగర్ జోన్ ఫ్యూచర్ సిటీ డీసీపీ శిరీష మీడియా సమావేశం నిర్వహించారు. మృతి చెందిన రౌడీ షీటర్ మాధవ్ బిరాధర్(27) తో పాటు మిగతా వ్యక్తులపై చాలా చోట్ల కేసులు నమోదు అయి ఉన్నాయి. మృతుడు నేరస్తులకు సంబంధించి ఆర్థిక లావాదేవీలకు ఉన్నాయని, ఇర్ఫాన్ సోదరితో మాధవ్ బ్రదర్ మాట్లాడుతున్నాడని అనుమానంతో పక్కా ప్రణాళికలో శివ నగర్ కాలనీలో నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి బీర్లు తాగించి మద్యం తాగించి మత్తులో ఉండగా బీర్ బాటిళ్లతో, కత్తులతో విచక్షణ రహితంగా దాడి చేయడంతో అక్కడిక్కడే మృతి చెందాడు.మృతుడి తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.నలుగురు నిందితులను కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు పోలీసులు తెలిపారు.హత్య కు ఉపయోగించిన ప్రతి ఆధారాలు లభించాయని ఎ1గా మహమ్మద్ ఓవైద్(21), ఎ 2మహమ్మద్ ఇర్ఫాన్ (19), ఎ3 నాసిర్ పాషా (19), ఎ 4 షేక్ సోహెల్ (25) వీళ్ళందరూ ఒకే ఏరియాకు చెందిన వారనీ ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నేరస్తులను పట్టుకుని రిమాండ్ చేశామని తెలిపారు.

వివరాలను వెల్లడిస్తునన షాద్ నగర్ జోన్ ఫ్యూచర్ సిటీ డీసీపీ శిరీష

ఎన్నికలముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి

**పూడూరు, జనవరి 12, ప్రభాతవార్

ఏకశిలానగర్‌లో భూమితో నాకు సంబంధం లేదు

-ఆ భూమిలో ఎటువంటి వెంచర్ ఏర్పాటు చేయలేదు

-హర్ష కన్‌స్ట్రక్షన్ సంస్థ ఎండి వెంకటేశ్వర్‌రావు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12, ప్రభాత వార్త: పోచారం డివిజన్ కొర్రెములలోని సర్వేనెంబర్లు 739 నుండి 742 లలోని 47 ఎకరాల 25 గుంటల భూమిని తాను కోనుగోలు చేశానని తన భూమిలో ఎలాంటి వెంచర్ ఏర్పాటు చేయలేదని హర్ష కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఎండి ఎ. వెంకటేశ్వర్‌రావు తెలిపారు. సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తన సంబంధంలేని విషయాలను తనకు అంటగట్టి కక్షసాధింపులకు కొందరు పాల్పడుతున్నారని అన్నారు. ఏకశిలానగర్ వెంచర్‌లో గల భూమితో తనకు సంబంధం లేదని పేర్కొన్నారు. సర్వేనెంబర్లు 743,744, 745, 747లలోని 64 ఎకరాల 32 గుంటల భూమితో తన సంబంధం లేదని అన్నారు. కొందరు తన భూమిలోకి ప్రవేశించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. తనపై కక్షగట్టి తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని హర్షకన్‌స్ట్రక్షన్స్ ఎండి పేర్కొన్నారు.

శ్రీ రంగనాథ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ రేసులో మెట్టు గణేశ్ యాదవ్

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12, ప్రభాత వార్త: పోచారం డివిజన్ పరిధిలోని యంనంపేట్ శ్రీ రంగనాథ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ రేసులో కాంగ్రెస్‌పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్ ఎంపిక అయ్యే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు పేర్కొన్నారు. దేవాలయకమిటీకి ప్రస్తుతం ఉన్న సభ్యుల పదవీకాలం ముగియడంతో కొత్త పాలకవర్గాన్ని ఎంపిక చేయాలని పార్టీ అధిష్టానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. యంనంపేట్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులుగా ఉన్న గణేశ్ యాదవ్‌తో పాటు మీసాల శ్రీరాములు, పి. సబిత, సగ్గు శ్రీనివాస్, పోలగోని ప్రభాకర్ గౌడ్‌ల పేర్లు పార్టీ నాయకత్వ పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీకి గత కొన్నేండ్లుగా వివిధ దశల్లో సేవలు అందించిన మెట్టు గణేశ్‌యాదవ్‌కు దేవాలయకమిటీలో చోటుకల్పించి చైర్మన్‌గా నియమించాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అతితొందరలోనే దేవాలయకమిటీకి కొత్త పాలకవర్గం నియమించనున్నట్లు పార్టీ అధిష్టానం యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

పశు వైద్యాధికారి విజయ్ కుమార్

తలకొండపల్లి, జనవరి11,ప్రభాత వార్త: ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసే ఉచిత పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకొని తమ పశువులను సీజనల్‌వ్యాధులనుంచి కాపాడుకోవాలని తలకొండపల్లి పశువైద్యఅధికారి డాక్టర్‌విజయకుమార్ అన్నారు.సోమవారం రంగారెడ్డిజిల్లా తలకొండపల్లి మండలం పూల్సింగ్ తాండాలో మండల పశువైద్యాధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క శిబిరంలో గర్భకోశవ్యాధులు గల పశువులకు చికిత్సచేసి అవసరమైన మందులు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఎదకు వచ్చిన పశువులకు కృత్రిమ గర్భధారణ మరియు దూడలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాథ్లావత్ శీను నాయక్, ఉప సర్పంచ్ జప్లావత్ సురేష్, వార్డ్ సభ్యులు, పాడి రైతులు, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్ర సూపర్వైజర్ బండ వెంకటేష్ గోపాల మిత్రుల్ఫు సాజిద్, జి రాములు, బి రామకృష్ణ, కె వినోద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వెల్జాల్‌లో ఐపిఎల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 12 ప్రారంభం

మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి, జనవరి11, ప్రభాత వార్త: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ఐపిఎల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సిజన్ 12 క్రికెట్ టోర్నమెంట్ను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ వారానసి రాములమ్మ వెంకటేష్ ప్రారంభించారు. మైదానంలో టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారుల పరిచయం చేసుకుని, కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ..మాజీ ఎంపిపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ వారనాసి రాములమ్మ వెంకటేష్.. మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఇటువంటి టోర్నమెంట్లు ఎంతోఉపయోగపడతాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమ శిక్షణ సమన్వయం నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. క్రికెట్ టోర్నీ వంటి పోటీలు గ్రామీణస్థాయి క్రీడాప్రతిభను వెలికితీయడంలో ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఏర్పాటు చేసిన ఇట్టి క్రికెట్ టోర్నీని నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ ముందుకు సాగాలని క్రీడాకారులకు అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ముజీబ్ రహీమన్, ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్ గుప్తా,మండల సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ కున రవికుమార్ గుప్తా, వార్డ్ సభ్యులు కవిత భాస్కర్, ఆంజనేయులు, శేఖర్, శ్రీశైలం, సుభాన్, శ్రీరాములు, నాయకులు విష్ణువర్ధన్ యాదవ్, పెంటయ్య, రాఘవేందర్ గౌడ్, రవి,పంచాయతి కార్యదర్శి శరత్ కుమార్ గుప్తా, యువకులు తదితరులు పాల్గొన్నారు.

హరీష్ రావును కలిసిన పెద్దూర్ సర్పంచ్

తలకొండపల్లి జనవరి12,ప్రభాత వార్త: హైదరాబాద్‌లోని నానక్ రామగూడలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పెద్దూర్ సర్పంచ్ అనిత మల్లేష్‌లు తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు వేగవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో దేవునిపడకల్ గ్రామ సర్పంచ్ కనుగుల అనిత మల్లేష్ , ఉప సర్పంచ్ అంబటి వెంకటేష్, వార్డు సభ్యులు స్వామి గౌడ్, రాము, మాధవి, జ్యోతి లక్ష్మయ్య, మాధవి మహేష్, మంజుల శ్రీనివాస్, మరియు గుంటి గణేష్,శంకర్, అనిల్, పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

ఆర్థిక సహాయం చేస్తున్న నాయకులు

తలకొండపల్లి, జనవరి12,ప్రభాత వార్త: రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం తలకొండపల్లి గ్రామానికి చెందిన ఈసారి పెద్ద లక్ష్మయ్య (65)సోమవారంనాడు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ ద్వారా తెలుసుకొని ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటికల శేకర్ యాదవ్ మాజీ సర్పంచ్ లలిత జ్యోతి ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ వార్డు సభ్యులు ఇటమోని వెంకటేష్ జంగయ్య రవి దశరథం విఠల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సిబ్బందికి సంక్రాంతి పండుగ బోనస్ ఇచ్చిన సర్పంచ్

తలకొండపల్లి జనవరి12,ప్రభాత వార్త: తలకొండపల్లి మండలం లింగరావుపల్లి రామకృష్ణాపురం గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న గ్రామ సిబ్బందికి సంక్రాంతి పండగ బోనస్ 1500 రూపాయలు సర్పంచ్ శ్రీనివాసరెడ్డి ,అందించారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసిబ్బంది గ్రామఅభివృద్ధికి కృషి చేయటం అభినందనేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూత్కూరు వెంకటరెడ్డి పంచాయతీ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి రబ్బాని వార్డు సభ్యులు మరియు గ్రామ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

ఘనంగా వివేకానంద జయంతి

పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, జనవరి 12, ప్రభాతవార్త : మేడ్చల్‌లో వివేకానంద విగ్రహ ప్రతిష్ట ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి విచ్చేసి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘ సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భం గా ప్రజలకు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు మల్లికార్జున స్వామి, లక్ష్మణ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్ యాదవ్, జగన్‌రెడ్డి, దయానంద్ యాదవ్, బాలప్ప, గోపాల్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఈశ్వరయ్య, రాజ్‌కుమార్, రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

వివేకానందకు నివాళులర్పించిన బిజెపి నాయకులు

మేడ్చల్‌లో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

మేడ్చల్, జనవరి 12, ప్రభాతవార్త : స్వామి వివేకానంద్ జయంతి వేడుకలను మేడ్చల్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహానికి బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా ఎల్లంపేట, గిర్మాపూర్ గ్రామంలో వివేకానంద విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు విక్రంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, జగన్ గౌడ్, ఎల్లంపేట మున్సిపల్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, జిల్లా నాయకులు సుధాకర్‌రెడ్డి, ఆర్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు ప్రేమ్‌దాస్, వంశీ విజయ్, నాయకులు నర్సింగ్ రావు, అర్జున్, ఉపేందర్ గుప్త, మైసరి రాజు, సర్వేశ్వర్‌రెడ్డి, మల్లేష్ యాదవ్, రాంచంద్రారెడ్డి, వెంకటేష్, హేమలతారెడ్డి, పుష్పరెడ్డి, అనిత, శోభారాణి, కవిరాజ్, బాబు రాజు, శ్రీనివాస్ గౌడ్, ఈశ్వర్, మహేష్, పురుషోత్తం, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానందునికి ఘన నివాళి

ఆమనగల్లులో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

స్వామి వివేకానందకి నివాళులర్పిస్తున్న బి.ఆర్.ఎస్ పార్టీ నేత పత్యా నాయక్

ఆమనగల్లు, జనవరి 12, ప్రభాతవార్త: ఆమనగల్లు మండల కేంద్రంలో సోమవారం స్వామివివేకానంద జయంతిని అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మాదుగుల రోడ్డు సమీపంలో ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎబివిపి, బిజెపి, బి ఆర్ ఎస్ తోపాటు యువజన సంఘాలు వేరువేరుగా హాజరై నివాళులు అర్పించారు. స్వామి వివేకానంద సిద్ధాంతాలు ఆశయాలు అన్ని తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని జాతీయ ఒబిసి కమిషన్ మాజీ సభ్యుడు, బిజెపి నేత తల్లోజు ఆచారి అన్నారు. ఆధ్యాత్మిక శక్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా బిజెపి నేత జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు మాట్లాడుతూ ఆయన కేవలం ఒక సన్యాసి మాత్రమే కాదు, భారతీయ ఆధ్యాత్మిక శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ధీశాలి. నేటి యువతకు దిక్సూచి. కుల, మత వివక్షలు లేని, విద్యావంతులైన యువతతో కూడిన బలమైన భారతాన్ని ఆయన కలలుగన్నారు.

స్వామి వివేకానంద ఒక వ్యక్తి కాదు, ఒక మహోన్నతశక్తి అని ఎబివిపి, నాయకులు తెలిపారు. ఆధ్యాత్మి కతతో పాటు భారతీయ సంస్కృతి గొప్పతనం ప్రపంచానికి పరి చయం చేసిన గొప్ప నాయకుడు అని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్య క్షుడు మాజీ ఎంపిటిసి నేనా వత్తు పత్యా నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ్ సేవకులు, మాజీ జడ్పిటిసి కండె హరి ప్రసాద్, ఆమనగల్లు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్స్ చెక్కాలా లక్ష్మణ్ గోరటి నరసింహ భీమనపల్లి దుర్గయ్య చెన్నకేశవులు సుందూరి చంద్రశేఖర్ శ్రీకాంత్ సింగ్, ఎబివిపి నాయకులు హిందూ శ్రీశైలం, లండం మల్లేష్, ఎర్రవోలు మహేష్, పురుగుల శివ, ఎబివిపి నాయ కులు, ఆర్ఎస్ఎస్ సేవకులు అంజయ్య, దొంతు విశ్వనాథం, దొంతు సత్యనారాయణ, అల్లాజిగౌడ్ , తిరుపతయ్య, మనోహర్ బిఆర్ఎస్ పార్టీ నుండి మున్సిపాలిటీ అధ్యక్షులు డాక్టర్ పత్య నాయక్, చుక్క నిరంజన్ గౌడ్, సయ్యద్ ఖలీల్, గుత్తి బాల స్వామి,దేరంగుల వెంకటేష్, ఎనుముల రమేష్, రమేష్ నాయక్, వరికుప్పల గణేష్,నాగిళ్ళ జగన్,మాజీ వార్డ్ మెంబర్ సాయిలు, లండం యాదయ్య, వద్దేమోని శివకుమార్,గణేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్,భీమయ్య,తదితరులు పాల్గొన్నారు.

అన్నోజిగూడలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

యువత వివేకానందుడి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12, ప్రభాత వార్త: పోచారం డివిజన్ అన్నోజిగూడలో సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 164 వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వివేకానందుడ్ని చిత్రపటానికి మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పూలమాల వేసి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని వివేకానందుడి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. యువత దేశం పట్ల భక్తితో ఉండి సమాజ ప్రగతికి కృషి చేయాలని అన్నారు. సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు బి. రాజేశ్వర్‌రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, మురళి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని ధైర్యంగా ముందుకెళ్లాలి

సర్పంచ్ నాగిల్ల వెంకట్

కేశంపేట, జనవరి 12, ప్రభాతవార్త: నేటి యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని ధైర్యంగా ముందుకెళ్లాలని లింగందన సర్పంచ్ నాగిల్ల వెంకట్ అన్నారు. సోమవారం వివేకనందరి జన్మదిన సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, లక్ష్మీ నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ లావణ్య తిరుపతిరెడ్డి,మాజీ డిప్యూటీ సర్పంచ్ సుదర్శన్ గుప్త, వార్డ్ మెంబర్స్ నాగిల్ల కృష్ణ, బాలస్వామి, నాగిళ్ల భాస్కర్, కానుల భాస్కర్, పెద్ద రాములు, పంది శ్రీనివాస్ రెడ్డి, రఘుపతి రెడ్డి, నాగిళ్ల బాలయ్య, గుమ్మడయ్య, సుధాకర్, మోలానా, పెద్ద నరసింహ, గోపాల్ గౌడ్, రంగమ్మ, నాగరాజు, అజయ్, భరత్, శ్రీకాంత్, బాలకృష్ణ, శివ, సాహెబ్ హుస్సేన్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

సినీ ప్రముఖులు కెవి ప్రదిప్‌ను సన్మానించిన వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి

వక్త సినీ ప్రముఖులు కెవి ప్రదిప్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్వామి వివేకాంద అడుగు జాడల్లో నడవాలన్నారు.విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా క్రమ విక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు.పరీక్షలు జీవనస్మరణ సమస్య కానేకాదని, ఆత్మ విశ్వాసంతో ఇష్టంతో చదివి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు.న చదువుల్లో భవిష్యత్తు ఉంటుందని, ప్రతి విద్యార్థి సానుకుల దృక్పథం కలిగి ఉండాలన్నారు.తల్తిదండ్రులు ఆకాంక్షలకనుగణంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలు ఆధిరోహించాలన్నారు. వివేకానంద జయంతి, కళాశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు, పలువురు పాల్గొన్నారు.

యువత లక్ష్య సాధనతో ముందుకు సాగాలి

..యువనాయకులు విష్ణువర్ధన్

పెద్దేముల్, జనవరి 12, ప్రభాతవార్త: యువత లక్ష్య సాధనతో ముందుకు సాగాలని యువనాయకులు విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. సోమవారం జాతీయ యువజనదినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దేముల్ మండలం ఖానాపూర్‌లో స్వామి వివేకనందుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా విష్ణువర్ధన్ మాట్లాడుతూ స్వామి వివేకనందుడి ఆలోచనలు, యువతకు ఇచ్చిన సందేశాలు నేటి సమాజానికి ఎంతగానో అవసరమని అన్నారు. యువత తలచుకుంటే దేనినైన సాధించవచ్చని, అందుకు సమాజ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌నరేష్, యువనాయకులు ప్రవీన్, యాదప్ప, రాములు, శ్రీశైలం, భరత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

యువజన బినోత్సవంలో పాల్గొన్న యువకులు

యువత వివేకానందుని అడుగుజాడల్లో నడవాలి

ధారూర్ ఎస్సై సున్నం రాఘవేందర్

స్వామి వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న ఎస్ఐ రాఘవేందర్

ధారూరు, జనవరి 12, ప్రభాతవార్త : ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామంలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకల ం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా ధారూర్ ఎస్సై సున్నం రాఘవేందర్ హాజరై, వివేకానందుని విగ్రహానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. ఈసందర్భంగా ఎస్సై రాఘవేందర్ మాట్లాడుతూ, ప్రపంచ గమనాన్ని మార్చిన గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. ఆయన బోధనలు నేటి యువతకు దిక్సూచి వంటివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ,సర్పంచ్ నిరటి లక్ష్మీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఏ నుగుల శ్రీనివాస్, కుద్రత్ అలీ, వీరేందర్ రెడ్డి,వివేకానంద రెడ్డి,ఇబ్రహీం, శ్రీశైలం, కోరోబర్ ఆనంద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకోవాలి

-ప్రముక వక్త సినీ ప్రముఖులు కెవి ప్రదిప్ సూచన

చేవెళ్ల, జనవరి 12, ప్రభాతవార్త విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకోవాలని ప్రముక వక్త సినీ ప్రముఖులు కెవి ప్రదిప్ సూంచించారు. సొమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని సిహెచ్ఆర్ గార్డెన్‌లో వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి అద్వర్యంలో స్వామి వివేకానంద జయంతి,కళాశాల వార్షికోత్సవాన్ని జ్యోతి వెలిగించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముక

సమసమాజ స్థాపనకు కృషిచేయండి

యువతకు సర్పంచ్ బండ విష్ణువర్ధన్ రెడ్డి పిలుపు

వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పిస్తున్న సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి

మోమిన్‌పేట్, జనవరి 12, ప్రభాతవార్త ఃనేటి యువతరం వివేకానందుడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమసమాజ స్థాపనకు కృషిచేయాలని సర్పంచ్ బండ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం మోమిన్‌పేట్ మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలోని స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సయ్యద్ అస్లాం, వార్డు సభ్యులు నీలి శ్రీనివాస్, ఉపాధ్యాయుడు రమేష్, హ నుమాన్, శివసేన, గణేష్, శివాజీ, సహోరా యువజన సంఘాల సభ్యులు శివారెడ్డి, రవి, అచ్యుత్ గౌడ్, వెంకట్, నరేష్, రమేష్, భా నుప్రసాద్, మనీ వర్ధన్ రెడ్డి, రవికుమార్, హర్షవర్ధన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, మల్లేశం, సత్యనారాయణ, ప్రభు, రవీందర్, రమేష్, మాణయ్య, నర్సింలు, గౌస్, పరుశరాంలు, పరమేశ్వర్ రెడ్డి, మల్లేశం, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు అలవాటుపడకుండా ఉండండి

-చేవెళ్ల చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్

చేవెళ్ల చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతిలో కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్

చేవెళ్ల, జనవరి 12, ప్రభాతవార్త : స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకమని చేవెళ్ల చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ సూంచించారు. సొమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని చేవెళ్ల చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద 163వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశ నిర్మాణం కోసం సమాజం కోసం పని చేయాలని, మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా సైబర్ నేరగాల్లు పంపించే లింకులకు మోసపోకుడదన్నారు. చదువుల్లో భవిష్యత్తు ఉంటుందని, ప్రతి విద్యార్థి సానుకుల దృక్పథం కలిగి ఉండాలన్నారు.తల్తిదండ్రులు ఆకాంక్షలకనుగణంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలు ఆధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్‌లు మనోహర్‌రెడ్డి,శ్రీకాంత్‌ముదిరాజ్,శ్రీరామ రఘుపతిరెడ్డి, అద్యాపకులు, పలువురు పాల్గొన్నారు.

వివేకానందుని జీవితం యువతకు ఆదర్శం

జాతీయ యువజన దినోతంలో ఇన్స్పెక్టర్ ప్రసాద్

నందిగామ,జనవరి 12,ప్రభాతవార్త: భారతీయ సంస్కృతి సంప్రదాయాన్ని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానందుని జీవితం, ఆయన బోధనలు యువతరానికి ఆదర్శమని నందిగామ ఇన్స్పెక్టర్ పి ప్రసాద్ అన్నారు.జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని నందిగామ క్షేత్ర రిసార్ట్ లో నందిగామ పాత్రికేయ మిత్రులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఇన్స్పెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగిన వన భోజన విందు కార్యక్రమంలో పాత్రికేయులు దార యాదయ్య , కర్ణప్ప,బాలు , సార రవికుమార్,ప్రభాకర్,రమేష్ కన్నా ,సంతోష్ కుమార్, శ్రీహరి గౌడ్, చంద్రం ,వెంకటేష్ గౌడ్,చించేటి శివ,అగ్గి సూరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చందుపట్లగూడలో ఘనంగా వివేకానంద జయంతి

ఘట్‌కేసర్, జనవరి 12, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ డివిజన్ చందుపట్లగూడలో సోమవారం భారత తత్వవేత్త స్వర్గీయ స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎదులాబాద్ రోడ్డులోని వివేకానంద విగ్రహా ఆవరణను నిర్వహకులు శుభ్రం చేయంచి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్వామివివేకానంద విగ్రహానికి పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పూలదండలు ఘనంగా నివాళులు అర్పించారు. స్వామిజీ భోధనలు ఆచరించి యువత సన్మార్గంలో పయనించాలని వారు పేర్కొన్నారు. ఎన్ఎఫ్



ఉచిత కరెంట్ బిల్లు సర్టిఫికెట్‌లను అందజేస్తున్న సర్పంచ్,ఎఈ

ఉచిత కరెంట్ బిల్లు సర్టిఫికెట్‌లు అందజేత

దౌల్తాబాద్,జనవరి 12,ప్రభాతవార్త: దౌల్తాబాద్ మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ కుంద్రు సంతోష ఉచిత కరెంట్ బిల్లు సర్టిఫికెట్‌లను అబ్దిదారులకు అందజేశారు.ఈ సంధర్భంగా..గ్రామ సర్పంచ్ కుంద్రు సంతోష మాట్లాడుతూ..ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి గృహజ్యోతి పథకం క్రింద అర్హులైన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎఈ మైపాల్,లైన్‌మెన్ ఆంజనేయులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కే.చంద్రశేఖర్,పాండు,సందప్ప,భగవంతు ,రాములు,రాజు,రమేష్, అనంతప్ప, బాలప్ప,లాలు,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సర్వే నిర్వహిస్తూ పరిశీలిస్తున్న సర్పంచ్

రోడ్డు పరిష్కారానికి కృషి

కుల్కచర్ల,జనవరి 12, ప్రభాతవార్త : దొంగ ఎన్కెపల్లి నుండి అల్లాపూర్ వేళ్లే మార్గమాధ్యలో ఉన్న వాగు పరిష్కారానికి అధికారులు కృషి చేస్తున్నారని సర్పంచ్ శివి బాలు నాయక్ అన్నారు.సోమవారం దొంగ ఎన్కెపల్లి నుండి అల్లాపూర్ దారి వాగును పంచాయతీ రాజ్ అధికారులు సిబ్బందితో కలిసి సర్వేనిర్వహించారు.ఈ సందర్భంగాసర్పంచ్ శివి బాలు నాయక్ మాట్లాడుతూ.. అతి పెద్ద వాగు ఉన్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎన్నోమార్లు అధికారులకు మొర పోట్టుకున్నందున్న అధికారులు స్పందిచిందుకు హర్షం వ్యక్తం చేశారు.త్వరగా బిడ్జి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

తుది ఓటర్ జాబితాను ప్రదర్శిస్తున్న మున్సిపాలిటీ కమిషనర్ శంకర్ నాయక్

తుది ఓటర్ జాబితా ప్రదర్శన

ఆమనగల్లు, జనవరి 12, ప్రభాతవార్త: రానున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మున్సిపాలిటీ అధికారులు తుది ఓటరు జాబితాను ప్రదర్శించారు. మున్సిపాలిటీ కమిషనర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి సోమవారం కార్యాలయ ఆవరణలో జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ శంకర్ నాయక్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం, స్థానిక తహసిల్దార్ కార్యాలయాల వద్ద తుది ఓటర్ జాబితాను ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. అలాగే ఈనెల 13న పోలింగ్ స్టేషన్ వారిగా డ్రాఫ్ట్ పబ్లికేషన్, 16న తుది డ్రాఫ్ట్ పబ్లికేషన్ను ప్రదర్శించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నిరుద్యోగికి స్వయం ఉపాధి కల్పించిన పల్లె బ్రదర్

నిరుద్యోగికి హోటల్‌కు సంబంధించిన సామాగ్రిన్ని అందజేస్తున్న పల్లె బ్రదర్

కేశంపేట, జనవరి 12, ప్రభాతవార్త : కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉడిత్యాల లావణ్య వెంకటేష్‌ల కుమారుడు ఉడిత్యాల శ్రీశైలం స్వయం ఉపాధి కోసం హోటల్ పెట్టుకుంటానని దానికి కావాల్సిన సామాగ్రిని ఇప్పించమని పల్లె బ్రదర్స్‌ను కోరగా కుటుంబ పరిస్థితిని గమనించిన పల్లె బ్రదర్స్ పల్లె ఆనంద్ కుమార్, పల్లె బాలేశ్వర్‌లు హోటల్‌కు కావాల్సిన సామాగ్రిని ఇప్పించి వారి గొప్ప మనసును చాటుకున్నారు. గొప్ప మనసుతో గ్రామస్తులకు ఎటువంటి ఆపద వచ్చినా మేమున్నామంటూ అందరినీ అన్ని విధాల ఆదుకుంటున్న పల్లె ప్రదర్శన గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలేపోగు రాజు మాజీ డిప్యూటీ సర్పంచ్ శ్రీనివాస్ వార్డు సభ్యులు బండ మల్లేష్, కొండేటి యాదమ్మ జంగయ్య, కానుగుల కీర్తన మహేష్, గ్రామ పెద్దలు పసుల లింగం పామ్ శేఖర్ రెడ్డి కర్ణకోట శ్రీనివాస్ బాణాల శ్యాం కుమార్ కొక్కల్ల కుమార్ సూరం శేఖర్ సూరం రాజు బుర్రి మల్లేష్ గౌడ్ కుమ్మరి కర్ణాకర్ కానం రాజు గౌడ్ వట్టెల మల్లేష్ మావిళ్ళ రమేష్ లు పాల్గొన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న పల్లె బ్రదర్స్‌కు గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు .

ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదవాలి

కుల్కచర్ల,జనవరి 12, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు భగవద్గీతను చదవాలని ఇస్కాన్ సంస్థ వారు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల నాయకులతో కలిసి ప్రధాన చౌరస్తాలో స్వామి వివేకనంద జయంతి వేడుకలు ఘనంగ నిర్వహించారు.స్వామి వివేకనంద విగ్రహనికి పూల మాలలు వేసి ఆయన సేవలు కొనియాడారు. అనంతరం ఇస్కాన్ సంస్థ వారు భగవద్గీతను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి వ్యక్తి భగవద్గీతలో ఉన్న శ్లోకాల అర్థం తెలుసుకుని జివితంలో వినమ్రతతో జీవించాలని కోరారు.ఇప్పటి వరకు కొన్ని వేల భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైస్‌మిల్ అసోసియేన్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, ఆధ్యాత్మిక వేత కాంగారి ఆంజనేయులు, పిఎన్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్,డాక్టర్ జానకి రామ్ చౌహాన్, హరికృష్ణ, రాజు, రాంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత పుస్తకాలను అందజేస్తున్న భక్తులు

త్రాగునీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్

దోమ,జనవరి 12, ప్రభాతవార్త: గ్రామంలో మంచి నీరు కొరత తీవ్రంగా వున్నందున తన స్వంత ఖర్చులతో బోర్లు వేసేందుకు ముందుకు వచ్చారు.ప్రభుత్వం నుండి మంజూరు అయిన తరువాత బిల్లులు తీసుకుంటానని అంగీకరించారు.గ్రామాన్ని తాగునీటి రహితంగా చెసేందుకు వచ్చిన సర్పంచ్‌ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.వివరాల్లోకి వెళ్ళితే అయినాపూర్ గ్రామానికి చెందిన రజితబాస్కర్‌గౌడ్‌ను గ్రామములో నూతనంగా సర్పంచ్‌గా ఎన్నుకున్నారు.గ్రామములో నీటి సమస్య ఉన్నదని గ్రామస్తులు తెలుపడంతో సుమారుగా 10 బోర్లు వేసి సింగల్ ఫెస్ మోటర్లు బిగించాలని గ్రామ పంచాయతీ పాలక వర్గం నిర్ణయించింది. కానీ గ్రామ పంచాయతిలో ఎలాంటి బడ్జెట్ లేదు.అయినాసరే గ్రామ ప్రజలునన్ను ఆశీర్వదించిన ప్రజలు కష్టం పడవద్దు అనే వుద్దేశంతో 10 బోర్లు వేసి మోటర్లు బిగిస్తాననిగ్రామస్తులకు హామి ఇచ్చారు.సొంత డబ్బు పెట్టి బోర్లు వేయడంతో బిల్లులు వచ్చిన తరువాత తీసుకోవాలని నిర్ణయించుకోవడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

గ్రామములో పర్యటిస్తున్న సర్పంచ్ రజిత

తొమ్మిది రేకులలో ప్రీమియం లీగ్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ కవితా కరుణాకర్ రెడ్డి

కేశంపేట, జనవరి 12, ప్రభాతవార్త : కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో ప్రీమియం లీగ్ సీజన్ 3 క్రికెట్ టోర్న మెంటును ప్రారంభించిన సర్పంచ్ బిసా కవితా కరుణాకర్ రెడ్డి. సందర్భంగా కవిత కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహదారుఢ్యానికి ఉపయోగపడతాయి.

ఇదీ గ్రామీణ స్థాయిలో రాణించిన తర్వాత జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఈ సందర్భంగా కొనియాడినారు. ఈ కార్యక్రమంలో మండల సమ న్వయ కమిటీ మెంబర్ బీస కరుణాకర్ రెడ్డి ఉపసర్పంచ్ రవి నాయక్ ,వార్డ్ మెంబర్స్ పోగుల నర్సింహులు ,పోగుల నరేష్, గుత్తి చెంద్రయ్య, కందెన సంతోష శివయ్య ,లచ్చి రామ్ నాయక్, సీనియర్ నాయకులు గుత్తి శేఖర్, భీంరెడ్డి సుధాకర్ రెడ్డి ,నిర్వహకులు కానుగుల గణేష్ బీస సంజీవరెడ్డి, ప్రశాంత్ రెడ్డి ,శ్రీధర్ రెడ్డి ,తంగళ్ళపల్లి శివ ,సురేష్, రామచంద్రి, తదితరులు పాల్గొన్నారు .

తాగు నీటి సమస్యతో ప్రజల ఇబ్బందులు

మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, జనవరి 12, ప్రభాతవార్త : ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్‌లో నెలకొన్న తాగు నీటి సమస్యపై జల మండలి అధికారులను ఎమ్మెల్యే కలిసి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమౌతున్నారని అన్నారు. మేడ్చల్ ప్రాంత ప్రజలు తాగు నీటి సమస్యతో ఎన్నడూ లేని విధంగా నానా కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకుంటే ధర్నా చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జగన్‌రెడ్డి, దయానంద్ యాదవ్, నవీన్‌రెడ్డి, జలమండలి అధికారులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో జలమండలి అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

చౌడపూర్ గుంజల్ పహాడ్ గ్రామాలకు బి.టి రోడ్డు

రోడ్డును పరిశీలిస్తున్న ఎఇ కృష్ణ ,సర్పంచ్ నవీన్ కుమార్ ,తదితరులు

చౌడపూర్ , జనవరి 12, ప్రభాతవార్త : చౌడపూర్ మండల కేంద్రం నుండి గుంజలపహాడ్ గ్రామానికి బిటి రోడ్డు మంజూరు అవ్వడంతో సోమవారం ఎఇ కృష్ణ ,సర్పంచ్ నవీన్ కుమార్ తదితర నాయకులు రోడ్డు మార్గాన్ని పరిశీలించారు.. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే సహకారంతో బిటి రోడ్డుకు సుమారు రెండు కోట్ల 53.లక్షలు మంజూరు చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు అశోక్ కుమార్ అన్నారు. ఉప సర్పంచ్ బ్యాగరి రాజు,, వార్డుమెంబర్స్ భరత్, నర్సింలు, నాయకులు చిన్నయ్య, కృష్ణయ్య, గమల్లయ్య, పి.ఆంజనేయులు, గోపాల్, యాదయ్య, నరేష్, రామకృష్ణ గుంజలపాడ్, ఆంజనేయులు, యువకులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

.. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

పరిగి, జనవరి12, ప్రభాతవార్త : పరిగి నియోజక వర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పరిగి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు సూచించారు .సోమవారం పరిగి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఆసుపత్రి కమిటీ సమావేశంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆసుపత్రి నిర్వహణ, రోగులకు అందుతున్న సేవలు, సదుపాయాలపై అధికారులతో చర్చించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలకు అవసరమయ్యే వైద్యపరికరాలు,మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు..అనంతరం రూ.27 కోట్లతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

ఆస్పత్రిలో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు పాత్ర ఎంతో కీలకం

...పెద్దేముల్ ఎస్ఐ శంకర్

పెద్దేముల్, జనవరి 12, ప్రభాతవార్త: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పాత్ర ఎంతో కీలకమని పెద్దేముల్ ఎస్ఐ శంకర్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలం చైతన్యనగర్‌లో గ్రామంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామపెద్దల సహకారంతో 12 సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐశంకర్ మాట్లాడుతూ నేర రహిత సమాజానికి సిసి కెమెరాలు ఎంతో అవసరమని అన్నారు. ఒక్క సిసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు.గ్రామాల్లో నేరాలను నియంత్రించెందుకు, అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా ప్రశాంతమైన వాతవరణం కల్పించడంలో సిసికెమెరాలు ఎంతోగానో దోహదపడతాయని అన్నారు. కెమెరాలను అమర్చడం వల్ల నేరం జరిగిన వెంటనే గుర్తించడం, నిందితులను పట్టుకోవడం చాల వేగంగా జరుగుతోందని అన్నారు.అందుకు ప్రతిగ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న ఎస్ఐ శంకర్

మౌలిక సదుపాయాల కోసం ఎంపికు బిజెవైఎం వినతి

ఎంపి డికె అరుణకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కొత్తూరు, జనవరి 12, ప్రభాతవార్త: కొత్తూర్ మండలంలోని ఎస్.బి పల్లి గ్రామ అభివృద్ధి పనుల కోసం కొత్తూరు మండలం భారతీయ జనతా యువ మోర్చా (బిజెవైఎం) అధ్యక్షుడు అంబటి శ్రీశైలం, మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కీలకమైన పలు అంశాలను ఎంపి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజలకు సమాచార సౌకర్యం మెరుగుపడేందుకు శివాలయం, గ్రామపంచాయతి కార్యాలయం, కమ్యూనిటీ భవనం వద్ద హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గ్రామంలో హనుమాన్ టెంపుల్ ప్రాంగణంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ పనులు పూర్తయితే గ్రామ అభివృద్ధికి దోహదపడతాయని, ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని ఆయన తెలిపారు. ఈ వినతిపై ఎంపి డికె అరుణ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బిజెవైఎం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెవైఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విధ్వంసం నుండి.. వికాసం వైపు నడిపిస్తున్నాం

విద్య, వైద్య, రహదారులకు పెద్దపీట రూ.12.50 కోట్లతో అప్పరెడ్డిగూడ రహదారికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

నందిగామ,జనవరి 12,ప్రభాత వార్త: ప్రజలిచ్చిన శక్తి సామర్థ్యాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని సంక్షోభం నుండి సంక్షేమం వైపు.. విధ్వంసం నుండి వికాసం వైపు నడిపిస్తున్నామని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ చేసిన విధ్వంసం నుండి బయటపడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన లో రాష్ట్రాన్ని సంక్షోభం నుండి సంక్షేమం వైపు అడుగులు వేస్తున్నారని.. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. సోమవారం నందిగామ మండలం ఎన్ హెచ్ 7 పాత జాతీయ రహదారి నుండి అప్పారెడ్డి గూడ వరకు ఐదు కిలోమీటర్లు హెచ్ఎండిఏ నిధులు రూ.10 కోట్లు, అలాగే మధ్య బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.2.50 కోట్లు తో నిర్మాణం చేపడుతున్న పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో గెలిచినందుకు మొదటి ప్రాధాన్యత విద్య, వైద్యం, రహదారులకు పెద్దపీట వేస్తున్నామన్నారు. గ్రామీణ రోడ్లకు మహర్దశ వస్తేనే ఈ ప్రాంతం అన్ని రకాల అభివృద్ధి సాధ్యమవుతుందనే భావంతోనే రహదారుల నిర్మాణ పనులను వేగవంతం చేశామన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ నేతలు రవీందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, సర్పంచులు సి మల్లేష్, కొమ్ము కృష్ణ, మంకాల శ్రీశైలం, ఉప సర్పంచ్ లు ఆవుల మంద శివశంకర్ ,వెంకటేష్ గౌడ్, సి ప్రభు, నాయకులు పసుల బుచ్చయ్య, కావలి కృష్ణ, డైరెక్టర్ నరసింహులు, సీతారాం, సత్యనారాయణ, ఎండి బేగ్,వార్డు సభ్యులు అగ్గిప్రసాద్, అగ్గి మమత సురేష్, శివగళ్ల ప్రవీణ్,శివగల్లా సురేష్, చరసాని నరసింహులు, నాయకులు పిట్టల రాములు, తడకల నరసింహులు, నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పాత జాతీయ రహదారి నుండి. అప్పారెడ్డిగూడ వెళ్లే రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

బోరు మోటారు బిగించి మంచినీటి సరఫరాను ప్రారంభిస్తున్న సర్పంచ్

వార్డులలో నీటి సమస్యకు చెక్

ధారూరు, జనవరి 12, ప్రభాతవార్త : ధారూర్ మండల పరిధిలోని ఆవుసుపల్లి గ్రామంలో గత కొంతకాలంగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలోని 5వ వార్డులో నీటి ఎద్దడిని గమనించిన సర్పంచ్ మహేష్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వార్డు ప్రజల అవసరార్థం సోమవారం బోర్‌లో కొత్తమోటార్ ను అమర్చి, నీటి సరఫరా ను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడటమే తమ ప్రాధాన్యతని, ఏ వార్డులో సమస్య ఉన్నా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి,ఉప సర్పంచ్ రాధిక వెంకటేష్, వార్డు సాయిలు పాల్గొన్నారు.

సీతారాం నగర్ తండాలో నర్సరీ పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ

బాధ్యతతో మొక్కలను పెంచాలి

ఆమనగల్లు, జనవరి 12, ప్రభాతవార్త: ప్రతి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీ కేంద్రాలలో సర్పంచులు కార్యదర్శులు బాధ్యతతో మొక్కలను పెంచాలని ఆమనగల్లు ఎంపిడిఒ కుసుమ మాధురి అన్నారు. సోమవారం ఆమెసీతరామ్ నగర్ తండాలో పర్యటించారు. గ్రామ సర్పంచ్ సరితతో కలిసి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న నర్సరీ పనులు పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు సలహాలు సూచనలు అందజేసి ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీమతి దీపిక, వార్డ్ సభ్యులు అనిల్ కుమార్, లక్ష్మణ్, లక్షి మ, కావేరి, రోజా ఫీల్డ్ అసిస్టెంట్ జైపాల్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి సహకరించాలి

సర్పంచ్ తిరుపతయ్య

కుల్కచర్ల,జనవరి 12,ప్రభాతవార్త: గ్రామఅభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ తిరుపతయ్య అన్నారు.మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతయ్య మాట్లాడుతూ... గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయా వార్డులో వీధిలైట్లు,మురుగు కాల్వల సమష్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని సూచించారు.గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో మాజి ఎంపిటి లక్ష్మయ్య, ఉప సర్పంచ్ శంకర్, పంచాయతీ కార్యదర్శి శంకర్ రెడ్డి, మాజి కాంగ్రెస్ కృష్ణయ్య, సీనియర్ నాయకులు మాదసు శేఖర్ గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

పరిగిలో మున్సిపల్ ఎన్నికల వేడి

పరిగి టౌన్, జనవరి 12, ప్రభాతవార్త : పరిగి మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడడంతో రిజర్వేషన్లు ఎవరికి వస్తాయని టెన్షన్ మొదలైంది. మొదటిసారి మున్సిపల్ చైర్మన్ టిఆర్ఎస్ కైవాసం చేసుకుంది. రెండోసారి కూడా టిఆర్ఎస్ కైవాసం చేసుకోవాలని ప్రయత్నం చేస్తుంది. స్థానిక ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఎలాగైనా ఈసారి మున్సిపల్ పీఠం కైవాసం చేసుకోవాలని చూస్తుంది. జనరల్ వస్తే కాంగ్రెస్ తరపున పార్థసారథి పంతులు. రంగంపల్లి కృష్ణరెడ్డి. బిసిలకు వస్తే. లాల్ కృష్ణ. ఆర్టీసీ హనుమంతు ముదిరాజ్. టిఆర్ఎస్ నుండి మల్కాపూర్ భాస్కర్. మాజీ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్. జనరల్ కేటగిరీలో వస్తే. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు. నస్కల్ రాజేందర్ వీరందరూ పోటీలో నిలవడానికి ఆసక్తి చూపుతున్నారు. బిజెపి నాయకులూ కూడా పోటీలో నిలబడడానికి ఆసక్తి చూపుతున్నారు. ఏదేమైనా సరే మున్సిపల్ పీఠంపై అన్ని పార్టీలు కన్నేసినాయి.

అధికారిక పత్రాలను పంపిణీ చేసిన విద్యుత్ అధికారులు

మేడ్చల్, జనవరి 12, ప్రభాతవార్త : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు, ఉచిత వ్యవసాయ విద్యుత్ విని యోగదారులకు గుండ్ల పోచంపల్లి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అధికారిక పత్రాలను అందజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న గృహజ్యోతి పథకంతో పాటు ఉచిత వ్యవసాయ కరంట్‌తో ప్రజలకు ఆర్థిక భారం తగ్గిందని ఈ సందర్భంగా గుండ్లపోచంపల్లి ఏఈ విజయ్‌కుమార్ అన్నారు, ఈ కార్యక్రమంలో కరంట్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పత్రాలను పంపిణీ చేస్తున్న గుండ్లపోచంపల్లి విద్యుత్ ఏఈ విజయ్ కుమార్

మొయినాబాద్‌కు వచ్చిన మంత్రులు

పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన ఎమ్మార్వో గౌతమ్‌కుమార్

మొయినాబాద్, జనవరి 12, ప్రభాతవార్త : మొయినాబాద్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యాక్రమాలకు వచ్చినటువంటి రాష్ట్రమంత్రులు రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనరసింహ, రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మంత్రులకు పుష్పగుచ్చాలు ఇచ్చి వారికి ఘనస్వాగతం పలికారు, ఈ కార్యాక్రమంలో ఎమ్మార్వో గౌతమ్ కుమార్, ఆర్ఐ రాజేష్, మున్సిపల్ కమిషనర్ ఖాజామోహినోద్ధిన్ మున్సిపల్ అధికారులు కుమార్ తధితరులు పాల్గోన్నారు.

అమ్మోరు తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి

కొర్రి మైసమ్మ దేవతకు పూజలు చేసిన ఉపసర్పంచ్ వెంకటేష్‌గౌడ్

నందిగామ, జనవరి 12,ప్రభాత వార్త: కొలిచే భక్తుల కొంగుబంగారమై అశేష జనావలిని విశేషంగా ఆకట్టుకుంటున్న మహిమాన్విత కొర్రి మైసమ్మ దేవతకు ఆదివారం నందిగామ ఉపసర్పంచ్ సార వెంకటేష్ గౌడ్ ప్రత్యేక.పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాలకు నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ,మాజీ సింగల్ విండో చైర్మన్ రేగొండ రవీందర్ రెడ్డి, దారల్నిగ. ప్రభయ్య, బొమ్మగల నరసింహులు, శివగళ్ల ప్రవీణ్, వంకా యల రామ్ రెడ్డి,పిట్ట రాములు, పబ్బతి కరుణాకర్,ఎర్రగారి రమేష్, తోట మహేందర్, లంకాల శ్రీకాంత్ రెడ్డి, తడకల జంగయ్య, వంకాయల రామకృష్ణారెడ్డి, నరేందర్ రెడ్డి, తదితరులున్నారు.

కొర్రి మైసమ్మ తల్లికి పూజలు చేయడానికి వెళుతున్న ఉపసర్పంచ్ వెంకటేష్